# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 158 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 16 - జున్-


## ప్రభుత్వ బడుల్లో టెక్ కోర్సులు



## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ




- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్లపై ముందుకు వెళ్తోంది.
- తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం
- అలాంటి వేళ తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాశారు.

## విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు..

# ఎన్‌జీవోలతో సీఎం సమక్షంలో కీలక ఒప్పందాలు

### రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం ఆలోచన

- రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన
- దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం




తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ఇవాళ (ఆదివారం) సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ అవగాహన ఒప్పందం చేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన టెక్? సదుపాయాలను ప్రభుత్వం అందించనున్నది. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్? పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్?దార్? నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్? అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో

# లీడర్ కార్యక్రమం..

- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం ప్రారంభమైంది.
- యువతలో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో దీనిని ఆరంభించినట్లు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.
- యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు.



హైదరాబాద్: తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మిగతా..2లో

## నదిపై వంతెన కూలి ఆరుగురు మృతి.. 25 మంది గల్లంతు

ఆదివారం పూట విషాదం చోటుచేసుకుంది.


మహారాష్ట్ర పూణే జిల్లాలో ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన అకస్మాత్తుగా కూలిపోయింది.

ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించగా, దాదాపు 20 నుంచి 25 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది.



మహారాష్ట్ర: గుజరాత్ ఎయిర్ ఇండియా ఘటన మరువక ముందే.. మహారాష్ట్ర పూణే జిల్లాలో మరో ఘోర విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన కుప్పకూలడంతో ఆరుగురు మరణించగా.. మరో 25 మంది గల్లంతయ్యారు. మిగతా..2లో

## మరో 15 రోజుల్లో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్: మంత్రి పొంగులేటి



- తెలంగాణలో ఈ నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్
- మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు
- సోమవారం కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణపై చర్చ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెలాఖరులోగా షెడ్యూల్ వెలువడనుందని శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా..2లో

## కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో

# సీఎం చంద్రబాబు భేటీ...

- సీఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ భేటీ
- అమరావతిలో సమావేశం
- హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక
- ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం




అమరావతి :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో,

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోడీ..

# స్వయంగా అధ్యక్షుడి స్వాగతం..

- మోడీ లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వగానే సైప్రస్ అధ్యక్షుడు నికోస్
- ప్రధాని జూన్ 15-16 తేదీల్లో సైప్రస్‌లో అధికారిక పర్యటన
- టర్కీకి సమీపంగా ఉండే ఈ చిన్న దేశానికి ప్రధాని మోడీ పర్యటనకు వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.





ఢిలి: ప్రధాని నరేంద్రమోడీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ద్వీప దేశం సైప్రస్ చేసుకున్నారు. మోడీ లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వగానే సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ప్రోటోకాల్ పక్కనపెట్టి, స్వయంగా ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. సైప్రస్ అధ్యక్షుడి ఆహ్వానం మేరకు, ప్రధాని జూన్ 15-16 తేదీల్లో సైప్రస్‌లో అధికారిక పర్యటన చేస్తున్నారు. జూన్ 16-17 తేదీల్లో కెనడాలో జరిగే జీ-7 శిఖరాగ్ర సమావేశానికి వెళ్తున్న ప్రధాని మోడీ, మార్గం మధ్యలో సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. కెనడా పర్యటన తర్వాత జూన్ 18న క్రొయేషియా దేశంలో ప్రధాని మోడీ పర్యటన కొనసాగుతుంది. టర్కీకి సమీపంగా ఉండే ఈ చిన్న దేశానికి ప్రధాని మోడీ పర్యటనకు వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సైప్రస్‌కి శత్రువు టర్కీ. టర్కీ మన శత్రువు పాకిస్తాన్‌కి ప్రతీ విషయంలోనూ మద్దతుగా నిలుస్తోంది.

## మీ పాత్ర మరువలేం'

# నాన్న మాటలు - గెలుపు బాటలు

- నేడు తండ్రుల దినోత్సవం
- పిల్లల మనసు తెలిసిన మంచి మనిషి నాన్న
- బిడ్డల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తండ్రులు
- బాధ్యత పర్వం నెత్తిన ఎత్తుకుంటూ, పిల్లలతో ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా రక్షణ కవచంలా నిలుస్తాడు.






ఢిల్లీ : ప్రపంచానికి నిన్ను పరిచయం చేసేది అమ్మ. నీకు ప్రపంచాన్ని పరిచయం చేసేవాడు నాన్న. తల్లి నవమాసాలు మోసినా, తండ్రి మాత్రం ఆ బిడ్డకు రెక్కలు వచ్చేవరకు తోడుగా ఉంటూ వెన్నంటే నిలుస్తాడు.

## 'తల్లికి వందనం' సూపర్ సక్సెస్

# అయిందని మంత్రి లోకేశ్




- తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా
- జగన్ తన పత్రికలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కొందరు లబ్ధిదారులకు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిధుల విడుదలని స్పష్టం
- జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను
- దొంగ లెక్కలు, అవినీతి జగన్ బ్రాండ్ అని, తమది కాదని విమర్శ
- జగన్‌కు రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తానంటూ లోకేశ్ వ్యంగ్యం

అమరావతి : 'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు

# మరో 15 రోజుల్లో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

మొదటి పేజి తరువాయి

ఆదివారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. సోమవారం జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక ఎన్నికల అంశంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. మొదటి దశలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ)కు ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి వివరించారు. ఆ తర్వాత సర్పంచ్ పదవులకు, అనంతరం పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చెబుతూ, అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న అభ్యర్థులనే పార్టీ బరిలోకి దించుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత 16-17 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై ఉందని మంత్రి గుర్తుచేశారు. అంతేకాకుండా, 'రైతు భరోసా' కింద ఆర్థిక సహాయం, సన్న రకం వరి ధాన్యానికి బోనస్ వారంలోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## 'తల్లికి వందనం' సూపర్ సక్సెస్ అయిందని మంత్రి లోకేశ్

"తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి

మొదటి పేజి తరువాయి

జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, జూన్ 15: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

# సైప్రస్ చేరుకున్న ప్రధాని మోడీ.. స్వయంగా అధ్యక్షుడి స్వాగతం..

మొదటి పేజి తరువాయి

ఇలా శత్రువుకు శత్రువు మిత్రుడు అనే నీతిలో భాగంగానే భారత్-సైప్రస్‌తో మంచి సంబంధాలను కొనసాగిస్తోంది. టర్కీ-పాకిస్తాన్‌ని ఎదుర్కోవడంలో మధ్యదరా సముద్రంలోని సైప్రస్ వ్యూహాత్మక ప్రాధాన్యతను భారత్ గుర్తించింది. ఇది ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉంది.

### జాక్‌పాట్ కొట్టిన భారత్.. అండమాన్ సముద్రంలో భారీగా ఆయిల్ నిల్వలు..

దీనికి తోడు 2026లో సైప్రస్ యురోపియన్ యూనియన్ (ఈయూ) కౌన్సిల్ రొటేషనల్ అధ్యక్ష పదవిని చేపడుతోంది. ఇది కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. 23 ఏళ్ల తర్వాత తొలిసారిగా భారత ప్రధానిగా మోడీ సైప్రస్ పర్యటనకు వెళ్లారు. ఇది భారత్-ఈయూ సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. టర్కీతో ప్రాదేశిక జలాల విషయంలో సైప్రస్ టర్కీకి తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌ని సైప్రస్ కూడా మంచి మిత్రుడుగా చూస్తోంది. తూర్పు మధ్యధరా సహజ వాయువు అన్వేషణలో సైప్రస్ కీలక పాత్ర పోషిస్తుంది, టర్కీ డ్రిల్లింగ్ కార్యకలాపాల కారణంగా ప్రాంతీయ ఉద్రిక్తత ఏర్పడుతోంది. టర్కీ ఆధిపత్య ధోరణిని సైప్రస్, గ్రీస్ వ్యతిరేకిస్తున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు టర్కీతో సరిహద్దు కలిగిన ఆర్మేనియాతో భారత్ సంబంధాలు ఇటీవల కాలంలో మెరుగయ్యాయి.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం..

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

### ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

### ప్రజాప్రతినిధుల విధులు



సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

### యువత పాత్ర

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

# నదిపై వంతెన కూలి ఆరుగురు మృతి.. 25 మంది గల్లంతు

మొదటి పేజి తరువాయి

ఈ ఘటన పూణే జిల్లాలోని కుందమల గ్రామ సమీపంలోని పింప్రి చించ్వాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు, రక్షణ బృందాలు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.

### సండే కావడంతో

గత నాలుగు రోజులుగా పూణే ప్రాంతంలో భారీ వర్షం కురుస్తోంది. అందువల్ల ఇంద్రాయణి నది నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం కావడంతో ఆ ప్రదేశానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. దీంతో ఆ పాత వంతెన జనాల బరువు తట్టుకోలేక కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. మరోవైపు పర్యాటకుల భద్రత కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కుందమల ఒక పర్యాటక ప్రదేశం. ఈ ప్రాంతం ప్రమాదకరమని చెబుతారు. కానీ వర్షాకాలంలో ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఈ ప్రదేశం పర్యాటకులతో బిజీగా మారిపోతుంది.



### సహాయక చర్యలు

ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పింప్రి-చించ్వాడ్ పోలీసులు, స్థానిక అధికారులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రక్షణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నాయి. గల్లంతైన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని, వెంటనే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది.

### సీఎం స్పందన

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించే అవకాశం ఉంది. అదనంగా, వంతెన కూలిపోవడానికి గల కారణాలను లోతుగా విచారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన రాష్ట్రంలోని పాత వంతెనల భద్రత, నిర్మాణ నాణ్యతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. ఈ దుర్ఘటన రాష్ట్రంలోని ఇతర వంతెనల పరిస్థితిని పరిశీలించాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో సీఎం చంద్రబాబు భేటీ...

మొదటి పేజి తరువాయి

రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు. పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# మీ పాత్ర మరువలేం' - నాన్న మాటలు - గెలుపు బాటలు

మొదటి పేజి తరువాయి

బాధ్యత పర్వం నెత్తిన ఎత్తుకుంటూ, పిల్లలతో ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా ఉంటూ వారికి ఎలాంటి బాధ దరిచేరకుండా రక్షణ కవచంలా నిలుస్తాడు. వారికి నడక, నడవడిక, నాగరికత, సమాజంలో మనగలిగే ఒడుపు, లౌకిక వ్యవహారాలకు సంబంధించిన లాంటివెన్నో నేర్పించే ఆది గురువు. తన పిల్లల ఎదుగుదలకు అహర్నిశలూ శ్రమించే వ్యక్తి నాన్న. ఆయన త్యాగం, ఓర్పు వెలకట్టలేనివి. రుణం తీర్చలేనిది. అందుకే, మన ఎదుగుదలలో, మన జీవితంలో ఇంతటి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న తండ్రిని గౌరవించడం కోసం ఫాదర్స్? డేను జరుపుకుంటున్నాం. చిన్నప్పటి నుంచీ చేయి పట్టి నడిపించిన తండ్రి కృషి మరువకుండా, ఆయన చూపిన బాటలోనే ముందుకు సాగుతూ విజయాల్ని సొంతం చేసుకుంటున్నారు. నేడు తండ్రుల దినోత్సవం సందర్భంగా కథనం. విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్ వారి తండ్రి చూపిన బాటలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందుకు సంబంధించి మరిన్ని విషయాలు ఆయన తెలియజేశారు. 'మాది తమిళనాడులోని సేలం సమీప నమక్కల్ జిల్లా గురుస్వామిపాళ్యం గ్రామం. నాన్న నాగమాణిక్యం, అమ్మ అలమేలు. వారు ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. నా ప్రాథమిక విద్యాభ్యాసం తల్లిదండ్రుల వద్దే సాగింది. ఆ తర్వాత బీటెక్, ఎంబీఏ పూర్తి చేయడంతో ఐటీ జాబ్ వచ్చింది. 2013లో ఐటీ ఉద్యోగాన్ని వదిలేసి, సివిల్స్‌కు ప్రిపేరయ్యాను. మొదటి ప్రయత్నంలోనే సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యాను.




### తల్లిదండ్రులతో కలెక్టర్ హరేంధిరప్రసాద్

నా చదువుతో పాటు, ఉద్యోగ సాధన, ఐఏఎస్ ప్రయత్నాలు అన్నింటా నాన్న మద్దతు మరువలేనిది. నన్ను, అక్కను చిన్నతనం నుంచి క్రమశిక్షణ, నిబద్ధతతో పెంచారు. ఆ అలవాట్లే నా కెరీర్ ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఉపకరించాయి. 2015లో ఐఏఎస్‌కు ఎంపికయ్యాను. ఆ సమయంలో నాన్న కళ్లలో చూసిన ఆనందం జీవితంలో మరిచిపోలేను. అక్క డాక్టర్‌గా స్థిరపడ్డారు' అని హరేంధిర ప్రసాద్ తెలిపారు. 2025 : కుమార్తె వినికిడి లోపంతో జన్మించింది. అయినా ఆ తల్లిదండ్రులు బాధపడలేదు. స్వయంగా తను క్రికెటర్ కావడంతో కుమార్తెను ఉత్తమ క్రీడాకారిణిగా తీర్చిదిద్దాలని భావించారు కర్నూలుకు చెందిన తండ్రి షేక్ జకీర్ అహ్మద్. లాన్ టెన్నిస్‌లో తన కుమార్తె జఫ్రిన్‌కు ప్రత్యేక ట్రైనింగ్ ఇప్పించారు. ఆటలో రాణిస్తున్న జఫ్రిన్ ఇప్పటి వరకు తొమ్మిది అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఎనిమిది గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకుంది. కుమార్తె జఫ్రిన్?తో తండ్రి షేక్ జకీర్ అహ్మద్ ఆకుకూరలమ్మి అమ్మాయిని తీర్చిదిద్ది : కుమార్తె శివాని పోలియో బారిన పడి చేయి కోల్పోయింది. భార్య క్యాన్సర్‌తో కాలం చేసింది. అయినప్పటికీ ఆయన గుండె ధైర్యంతో ముందుకెళ్లారు. అమ్మాయిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని భావించారు. ఓ వైపు ఆకుకూరలు అమ్ముతూనే ఆమెను ఉత్తమ క్రీడాకారిణిగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుస్తున్నారు మద్దికెరకు చెందిన వీరప్ప.

### కుమార్తె శివానితో తండ్రి వీరప్ప

2025 : పిఠాపురానికి చెందిన అప్పన రాజేష్ బధిరురాలైన తన కుమార్తె రాజరాజేశ్వరి తన్వికి తానే వీనులై ఆమె భవిష్యత్ లక్ష్యం ఏంటో విన్నారు. పట్టుదలతో అమ్మాయి సాధించిన విజయాన్ని ప్రపంచానికి చెప్పేందుకూ ఆయనే గొంతుకయ్యారు. తన్వి ఇటీవల విడుదలైన జేఈఈ(అడ్వాన్స్‌డ్) పరీక్ష ఫలితాల్లో దివ్యాంగుల కోటాలో రెండో ర్యాంకు సాధించింది. చిన్నప్పట్నుంచి తన్వికి అందరు తండ్రుల్లానే రాజేష్ అన్నీతానయ్యారు. తన్వి పరిస్థితి తెలిసి ఇంటర్ పూర్తయ్యాక మళ్లీమళ్లీ చూసుకుంటూ, అర్థం చేసుకుని సాధన చేసేలా జేఈఈకి ఆన్‌లైన్ తరగతుల ద్వారా ట్రైనింగ్ ఇప్పించారు. ఆమె సాధించగలదనే ఆత్మస్థైర్యాన్ని నింపారు. తండ్రి కల నెరవేర్చేలా కంప్యూటర్ ఇంజినీరింగ్ చదువుతానని, సివిల్స్ సాధిస్తానని తన్వి చెబుతోంది.

## విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు..

# ఎన్‌జీవోలతో సీఎం సమక్షంలో కీలక ఒప్పందాలు

మొదటి పేజి తరువాయి

### ఈడీకి టీజీ నాబ్ ఫిర్యాదు.. డ్రగ్స్ - హవాలా ముఠాల ఆర్థిక బంధంపై ఫోకస్..

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేథ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5, వేలకి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్? భాషలతో పాటు మ్యాథ్స్? బేసిక్స్?ను ఈ సంస్థ అందిస్తోంది.



### ఫామ్‌హౌస్‌లో వరుస ప్రమాదాలు.. గులాబీ బాస్ సంచలన నిర్ణయం!

ఫిజిక్స్ వాలా ఇంటర్? విద్యార్థులకు నీట్?, జేఈఈ, క్లాట్? పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్? 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది.

### రేపు ఏసీబీ విచారణకు కేటీఆర్.. ఏం జరుగుతుందోనని బీఆర్ఎస్‌లో తీవ్ర ఉత్కంఠ

ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు , బాలికల అక్షరాస్యత మరియు విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్? టెక్? సదుపాయాలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో ప్రముఖ సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్? టెక్? సదుపాయాలను అందించనున్నది తెలంగాణ ప్రభుత్వం. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్? పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్?దార్? నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్? అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో ఈరోజు కుదుర్చుకుంది.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్నాయి వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేథ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్? భాషలతో పాటు మ్యాథ్స్? బేసిక్స్ ను ఈ సంస్థ అందిస్తుంది.

### ఏడాది కాలంగా అక్రమ కేసులు, అరెస్టులు తప్ప ఏం జరిగింది? భూమన ఫైర్..

ఫిజిక్స్ వాలా ఇంటర్? విద్యార్థులను నీట్?, జేఈఈ, క్లాట్? పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత %ూజువీ% (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్? 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది.

# యోగా వలన ఆరోగ్య పరిరక్షణ సాధ్యం...

## జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి : యోగా సాధనలను వలన ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికిసాధ్యమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం పుట్టపర్తి లోని సత్యమ్మ దేవాలయం వద్దనున్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గృహం ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం కోసం యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఆధ్యాత్మిక , శారీరక మరియు మానసిక ఒత్తిడితో కూడిన జీవితంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం ఎంతో ముఖ్యమైన విషయం అని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి మనిషి ఆరోగ్యానికి యోగా ప్రధాన పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. అలాగే యోగా అనేది కేవలం శరీర విన్యాసాలసమూహారమే కాదని అది ప్రతి మనిషి జీవనశైలికి మెరుగుపరిచే విధానమని అన్నారు. యోగా ను మన జీవితంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు తద్వారా ఆరోగ్యమైన జీవితాన్ని తీర్చి దిద్దుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు. 2025 - యోగాంధ్ర ప్రాముఖ్యతపై గత మే నెల 21 నుండి ఈనెల జూన్ వరకు రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో కూడా అనేక ఆధ్యాత్మిక , పర్యాటక ప్రాంతాలలో కూడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వివిధ మండల లలో గ్రామాలలో యోగా ఆవశ్యకతపై ప్రజలను చైతన్యం చేసే దిశగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు స్వచ్ఛంద సేవా సంస్థలు ,ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమాజంలోని అన్ని వర్గాల ను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ అవసరమైన మేరకు కార్యక్రమాలు రూపొందించుకొని వాటిని అమలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగ దినోత్సవం విజయవంతం చేయాలని ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కూడా ఆ రోజున జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య , జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, పుర ప్రజలు, యోగా ఔత్సాహికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని జాయింట్ కలెక్టర్ తో కలిసి యోగాసనాలు చేశారు. నిష్ణాతులైన యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్

## రూ. 25 లక్షలు చెక్కు ను మురళీ నాయక్ కుటుంబానికి అందజేసిన జనసేన పార్టీ తిరుపతి ,పాలకొండ ఎమ్మెల్యేలు




పుట్టపర్తి : ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ కుటుంబానికి 25 లక్షల సొంత డబ్బు అందజేస్తానని మురళి నాయక్ అంత్యక్రియలు సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఇవాళ మురళి నాయక్ తల్లిదండ్రులకు జనసేన ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు (తిరుపతి) నిమ్మల జయకృష్ణ (పాలకొండ) అహుడ చైర్మన్ టీసీ వరుణ్ తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు జనసేన ముఖ్య నేతలు మురళీనాయక్ స్వగ్రామమైన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చేరుకుని.. మురళీనాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎమ్మెల్యేల చేతులమీదుగా మురళి నాయక్ తల్లిదండ్రులకు చెక్ రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మురళి నాయక్ తల్లిదండ్రుల క్షేమ సమాచారాలను జనసేన నాయకులు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని.. కూటమి ప్రభుత్వం మీ కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ను మీరు ఎప్పుడైనా కలవడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యేలు చెప్పారు. మురళి తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లకు ధైర్యం చెప్పారు. యావత్ దేశం గర్వపడేలా దేశ రక్షణలో విధులు నిర్వర్తించిన మురళీ కుటుంబానికి యావత్ దేశం రుణపడి ఉంటుందని ఎమ్మెల్యేలు అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళీ నాయక్ తల్లిదండ్రులకు దేశ ప్రజలు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. కన్న కుమారుడు దేశం కోసం ప్రాణాలు అర్పించడంతో మురళి నాయక్ తల్లిదండ్రులు ఎలాంటి సహనం కోల్పోకుండా ఎంతో ధైర్యంతో సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని ఎన్ని జన్మలెత్తినా ఆ తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. దేశ ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబానికి అండగా ఉంటాయని పేర్కొన్నారు.

# పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తిరుపతి ,పాలకొండ జనసేన ఎమ్మెల్యేలు

## స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి : దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట మేరకు శనివారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జన సేన ఎమ్మెల్యేలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారిని శాలువాతో సత్కరించి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ , టీడీపీ నాయకులు రామాంజనేయులు, రామారావు ,లక్ష్మీపతి , గంగాధర్ నాయుడు ,సామకోటి ఆదినారాయణ , అంబులెన్స్ రమేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత బంగారు భవిష్యత్తుకు...

# జాబ్ మేళా... సువర్ణ అవకాశం.

యువత భవిష్యత్తుకు జాబ్ మేళా మంచి అవకాశం.

ధర్మవరంలో మెగా జాబ్ మేళా.

మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరంలో మెగా జాబ్ మేళా.


ధర్మవరం యువత కోసం భారీ స్థాయిలో ఉద్యోగ మేళా.

యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

ఇది ఉద్యోగ రహిత యువతకు మార్గదర్శి వేళ

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సమితి సౌజన్యంతో ధర్మవరం పట్టణంలో జూన్ 24, 2025న మంగళవారం ఉదయం నుండి భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ జాబ్ మేళా ధర్మవరం సి బి ఎన్ కళ్యాణ మండపంలో నిర్వహించబోతోంది. ఈ కార్యక్రమంలో 50కి పైగా ప్రఖ్యాత కంపెనీలు పాల్గొననున్నాయి. ఇందులో 2000కిపైగా ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువత కోసం అందుబాటులోకి రానున్నాయి. ఈ అవకాశాన్ని ధర్మవరం నియోజకవర్గం యువత పూర్తిగా వినియోగించుకోవాలని మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళా వర్క్ యూనిట్ సహకారంతో నిర్వహించబడుతోంది. మరిన్ని వివరాలకు కింది నెంబర్ సంప్రదించవచ్చు:- 96032 32977 ఈ జాబ్ మేళా ద్వారా ధర్మవరం యువత భవిష్యత్తు వైపు తొలి అడుగు వేయగలదని, ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఇదొక గొప్ప అవకాశమని మంత్రి కార్యాలయ సిబ్బంది తెలియజేసింది.

# దేశంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యులకు ర్యాపిడో ఈ-బైక్ లు

మెప్మా ఆధ్వర్యంలో బైక్ లను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

మహిళలు స్వయం ఉపాధి సాధించే దిశగా ఇది వినూత్న కార్యక్రమం..

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

మహిళలకు ఇది ఒక మంచి అవకాశం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం,: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించే విధంగా ప్రభుత్వం ర్యాపిడో ఈ-బైక్ లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలో పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రాపిడో ఈ-బైక్ లు పంపిణీని ప్రారంభించారు. అనంతపురం నగరానికి మొత్తం 250 రాపిడో ఈ బైక్ లు మంజూరు కాగా.. ఇందులో మొదటి విడతగా 20 బైక్ లను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా రాపిడో ఈ బైక్ లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు లక్ష 23 వేలు కాగా.. డౌన్ పేమెంట్ కింద 18 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.15 నుంచి 18 వేల వరకు ఉపాధి పొందే విధంగా దీనిని రూపొందించారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా... అందరికీ 15 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఇంట్లో ఇంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మబడి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా రాపిడో సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు ఈ ర్యాపిడీ-ఈ బైక్ లు అందజేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యుల స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులకు సాధికారత కల్పించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బ్యాంక్ నుండి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నెలవారి ఈఎంఐలు ఉంటాయన్నారు. మూడు నెలల కాలానికి నెలకి వేయి రూపాయిల ప్రకారం రాపిడో ప్లాట్ ఫామ్ ఛార్జీలను మాఫీ చేస్తారన్నారు. ఇందులోఎలక్ట్రిక్ ద్విచక్ర చక్రాల వాహనల వలన నామమాత్రపు నిర్వహణ ఛార్జీలు, ఇంధన ఖర్చు ఉండదని.. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీనిని స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, డిఆర్డిఏ పిడి శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'అనంత'లో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్

ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసేలా సీఎం చంద్రబాబు చేస్తున్నారు

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..





అనంతపురం,: అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్రలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరులచేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ కూడా ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుగా పెట్టుకుందామన్నారు. ప్రతి ఒక్కరికి యోగా ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు, వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికారులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు. దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే సన్నాహాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీటీ స్టేడియంలో దాదాపు 5,000 మందికిపైగా పాల్గొని అదే రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతపురంలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ యోగా అనేది సంస్కృతిలో భాగంగా మనందరికీ లభించిన వరమన్నారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు వారి జీవితంలో యోగాసనాలు వేసే అలవాటుని ఏర్పాటు చేసుకోవాలని, యోగా వల్ల మన శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, ఉత్తేజం, ఉల్లాసం లభిస్తాయన్నారు. యోగా గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాలని, మనం కూడా నిత్యం ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, యోగా మాస్టర్ ట్రైనర్లను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, తదితరులు శాలువా కప్పి మెమొంటోలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, డిఆర్‌ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డా.లాల్యానాయక్, యోగా గురువులు కృష్ణవేణి, ఆంజనేయులు, ఇంతియాజ్, రాజశేఖర్ రెడ్డి, చలపతి, దివాకర్, చెన్నకేశవులు, రవికుమార్, గురురాజారావు, తహసీల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది, దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి లోకేశ్ పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా...

# నిరూపించకుంటే నువ్వు చెయ్

జగన్ కు మంత్రి సవిత సవాల్

ఇంట్లో అందరి పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపు

తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహం

గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.4,551 కోట్లు కేటాయింపు

పథకం అమలుతో ఓర్వలేకపోతున్న వైసీపీ నాయకులు

తప్పుడు ఆరోపణలతో విషంకక్కుతున్న జగన్ అండ్ కో

టీడీపీ ప్రభుత్వాలతోనే విద్యకు ప్రాధాన్యం : మంత్రి సవిత




అమరావతి : తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కింద అర్హులైన 67,27,164 మంది విద్యార్థులను గుర్తించామన్నారు. వారందరికీ రూ.10,091 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు.

### తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహం

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని మంత్రి సవిత వెల్లడించారు. ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, అయిదుగురుంటే రూ.65 వేలు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణానికి చెందిన అంజనప్ప, ఈశ్వరమ్మ దంపతులకు అయిదురు సంతానం ఉంటే, వారందరికీ కలిపి రూ.65 వేల జమయ్యాయని తెలిపారు. అదే జిల్లా రొద్దం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో నలుగురు విద్యార్థులకు రూ.52 వేలు జమయ్యాంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని చూపారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు జమ కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఫోన్లు చేసి సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు చెబుతున్నారని మంత్రి సవిత తెలిపారు.

### వైసీపీ కంటే అదనంగా రూ.4,551కోట్లు కేటాయింపు

తల్లి ప్రేమకు జగన్ పరిమితి పెడితే, తమ ప్రభుత్వం తల్లి ప్రేమకు హద్దుల్లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. 2019 ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి పథకం అందజేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి, మాటతప్పారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరకు ముగ్గురు పిల్లులున్నా కేవలం ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం కింద రూ.13 వేలు అందజేశారన్నారు. 2022-23లో 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే అమ్మఒడి పథకం కింద వర్తింపజేశారన్నారు. వారందకీ అప్పట్లో రూ.5,540 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో అదనంగా 24,65,199 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింప జేశామన్నారు. గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.4,551 కోట్లు కేటాయించామన్నారు.

### టీడీపీతోనే విద్యకు ప్రాధాన్యం

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని మంత్రి సవిత గుర్తు చేశారు. తల్లికి వందనం పథకంతో పాటు పాఠశాలల ప్రారంభం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కో కిట్టు విలువ రూ.2,279లని, ఆ కిట్టులో పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనిఫారం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు కడుపు నింపడమే కాదు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేస్తున్నారన్నారు. గత వైసీపీ హయాంలో పాఠశాలలు, వసతి గృహాలకు, గోదాముల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉన్న ముతక బియ్యాన్ని సరఫరా చేశారని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం పథకం అమలుచేస్తున్నామన్నారు. 2014-19లోనూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేశామని, జగన్ రెడ్డి ఆ పథకాన్ని నిలిపేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

### లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు మానుకో...

తల్లికి వందనం పథకం అమలుతో జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందని, దీంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. తల్లికి వందనం పథకంలోని రూ.2 వేలు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లాయని తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో మీరు చేసిన అవినీతిని మంత్రి లోకేశ్ పైకి నెట్టడం సరికాదన్నారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తావా.. అని జగన్ కు మంత్రి సవాల్ విసిరారు. అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు, సానుభూతి పునాదుల మీదే జగన్ రాజకీయ జీవితాన్ని నిర్మించుకుంటున్నాడన్నారు.

### మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్ర

మహిళలంటే జగన్ కు గౌరవం లేదని, తల్లిని, చెల్లెళ్లను, రాష్ట్రంలో ఆడ బిడ్డలను ఏడిపిస్తున్నాడని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతదేహాల దగ్గరికి వెళ్లి నవ్వుతాడని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్రపన్నాడన్నారు. డీఎస్సీని అడ్డుకోడానికి 24 కేసులు వేశారన్నారు. చివరికి సుప్రీం కోర్టులో కూడా కేసు వేస్తే, దేశ అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని తెలిపారు. ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా జగన్ రెడ్డికి బుద్ధి రాలేదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

## హిందూ స్మశాన వాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం.

ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ.

ధర్మవరం స్మశాన వాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు.

శాంతమైన వాతావరణంలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు.

ఫోనిక్స్ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన.

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్... కార్యాలయ సిబ్బంది.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని హిందూ స్మశాన వాటికల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. పట్టణంలో స్మశాన వాటిక స్థలాల యొక్క తీవ్ర లోపం కారణంగా శవ దహన సంస్కార కార్యక్రమాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన దృష్టి సారించారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఫోనిక్స్ కంపెనీ ప్రతినిధి రుద్ర కుమార్ తో గుర్తించారు. ఈ సందర్భంలో, మంత్రి ఆదేశాల మేరకు ఫోనిక్స్ కంపెనీ ప్రతినిధి రుద్ర కుమార్ తో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు , మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ధర్మవరం పట్టణంలోని డంప్‌యార్డ్ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రత్యక్షంగా స్థలాన్ని పరిశీలించిన అధికారులు, డంప్‌యార్డ్ ప్రాంతం స్మశాన వాటిక ఏర్పాటుకు అత్యంత అనువైనదిగా ఉందని గుర్తించారు. శాంతమైన వాతావరణంతో ఉండటమే కాక, దహన సంస్కారాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయగలిగే సామర్థ్యం ఉన్న ప్రాంతమని నిపుణుల అభిప్రాయమని వారు వెల్లడించారు. అలాగే, ఇప్పటికే ఉన్న పాత స్మశాన వాటికను కూడా పరిశీలించి, అక్కడ



మరమ్మతులు మరియు అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని నిర్ణయించారు. హిందూ సమాజానికి మరింత గౌరవంగా, సౌకర్యంగా శవసంస్కారాలు నిర్వహించుకునేలా వీరు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రయత్నం ద్వారా ధర్మవరం పట్టణ ప్రజలకు ఎంతో కాలంగా ఎదురవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కనుంది. మంత్రి చొరవకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. వీరేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, జిల్లా మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, డోలా రాజారెడ్డి, వీరనారప్ప, జూటూరు వెంకటేష్, పోతుకుంట రాజు, చంద్రమౌళి, నారప్ప, పవన్ కుమార్ రెడ్డి, చంద్ర మహేష్, బోయ నర్సింహులు, వడ్డే శీన, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన తెలంగాణ మంత్రి సీతక్క

హైదరాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన మంత్రి సీతక్క

ఆప్యాయంగా పలకరింపులు, పలు అంశాలపై చర్చలు



హైదరాబాద్ : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను తెలంగాణకు చెందిన పంచాయతీ రాజ్, స్త్రీ సంక్షేమశాఖ మంత్రి దన్సారీ అనసూయ (సీతక్క) కలిశారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే సునీత నివాసానికి మంత్రి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే సునీతతో పాటు ఆమె కుటుంబ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క ఎమ్మెల్యే సునీత ఎంతో ఆప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకున్నారు. ఆ తర్వాత పలు అంశాల గురించి చర్చించుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో జరిగిన పలు అంశాల గురించి గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ రాజకీయాల గురించి కూడా మాట్లాడుకున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖగా గతంలో ఎమ్మెల్యే సునీత పని చేసిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రజలకందించిన సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ జీవితంలో పేద వర్గాల కోసం పని చేయడంలో సీతక్కకు మించి ఎవర్నీ చూడలేదన్నారు. ఆమె కష్టమే ఇంత స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. తమ మధ్య అప్పటి నుంచి బలమైన స్నేహం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు....


## వావ్.. తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా.? వెంటనే మొదలు పెట్టేయండి మరీ..!

ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

## బీర్, విస్కీ తాగుతూ ఇలాంటి ఫుడ్ తింటున్నారా..? అయితే, మీ ఆరోగ్యానికి యమ డేంజర్..

మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రస్తుత రోజుల్లో మద్యం అలవాటు ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తుటారు చాలా మంది. పార్టీలు, విందు, వినోదం, విషాదం సందర్భం ఏదైనా సరే..ముందు మందు ఉండాల్సిందే. మద్యం అలవాటు అనేది ఇప్పుడు చాలా మందికి ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, మద్యం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా చాలా మంది దీనికి బానిసలుగా మారుతున్నారు. ఇకపోతే, మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించే సమయంలో కొందరు పాలు తాగుతూ ఉంటారు. నిజానికి ఇలా చేయడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరికొంతమంది పాలతో తయారు చేసిన పదార్థాలను కూడా తింటూ ఉంటారు. ఇలాంటివి తినడం కూడా ఆరోగ్యానికి మంచికాదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగుతున్న సమయంలో ఇలాంటివి తినటం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, మద్యం తాగేటప్పుడు, ద్రాక్ష పండ్లను కూడా అస్సలు తినవద్దు అని చెబుతున్నారు. మద్యం తాగుతూ ఎట్టి పరిస్థితుల్లో జీడిపప్పుతో తయారుచేసిన ఆహారాలు, వేరుశనగలను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇలాంటివి తినడం వల్ల గ్యాస్టిక్ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మరి కొంతమంది అయితే మందు తాగే క్రమంలో వేయించిన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటారు.. ఇలాంటి ఆహారాల వల్ల మరిన్ని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్టే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు మందు తాగే వారు తప్పకుండా వీటిని దృష్టిలో పెట్టుకొని తినకుండా ఉండడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## లోక్ అదాలత్ లో ఎన్నో కేసులు పరిష్కారం చేసుకోవచ్చు - జిల్లా ప్రధాన న్యాయమూర్తి...




కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నేడు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నేడు కామారెడ్డి జిల్లా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో నేడు లోక్ అదాలత్ నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అనంతరం నేడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ డాక్టర్ సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారం అయి అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. చీటింగ్ కేసులు, సైబర్ కేసులు, బ్యాంకు ప్రీ లిటిగేషన్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, తదితర కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. ముఖ్యంగా భార్య భర్తల కేసులు కూడా పరిష్కారం చేయబడుతుందన్నారు. వారితో మాట్లాడి కలపడానికి ప్రయత్నించడం, రాజి చేయడం, వాళ్ళ వాటికి సంబంధించిన మిగతా కేసులు కూడా పరిష్కారం అయినట్టే అని అన్నారు. 498 ఐపీసీ కేసులలో కూడా మొదట పోలీస్ వాళ్ళు కేసు ఫైల్ చేయకుండా జాతీయ కోర్టు చెప్పిన విధంగా మొదట వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారని భావిస్తున్నాను అన్నారు. డిఎల్ఎస్ఏ సెక్రటరీ ట్.నాగరాణి కూడా కేసుల పరిష్కారానికి ఇరు పార్టీలకి కౌన్సిలింగ్ చేసి పరిష్కరిస్తున్నారని అన్నారు. డిఎల్ఎస్ఏ సెక్రటరీ నాగరాణి మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కారం చేసి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని జిల్లా పోలీస్ లకి సూచనలు కూడా ఇచ్చామన్నారు. బార్ ప్రెసిడెంట్ నంద రమేష్ మాట్లాడుతూ మా న్యాయవాదులందరు పూర్తి సహకారం అందజేస్తామన్నారు. కామారెడ్డి జాతీయ లోక్ అదాలత్‌లో కీలక పరిష్కారం సాధన 14 జూన్, 2025 తేదిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డిఎల్ఎస్ఏ) కామారెడ్డి ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. దాదాపు 1.40 కోట్ల రూపాయల విలువైన ఒక మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసు సామరస్యపూరితంగా పరిష్కరించబడింది. ఈ విజయవంతమైన పరిష్కారం కామారెడ్డి జిల్లాలో లోక్ అదాలత్ వ్యవస్థను న్యాయ ప్రాప్తిలో ప్రభావవంతమైన మాధ్యమంగా నిలబెట్టింది. ఈ కేసులో మరణించిన ప్రభుత్వ ఉద్యోగి తల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తడ్వాయి గ్రామం సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మరణించిన ఘటనకు సంబంధించింది. మృతుని కుటుంబం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ సహా పలువురు ప్రతివాదులపై కోర్టులో క్లెయిమ్ దాఖలు చేసింది. వారు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఎంఏసిటి) మరియు జిల్లా కోర్టును న్యాయవాదులు టి.దేవరాజ్ గౌడ్, నంద రమేశ్, జె.పి.శ్రవణ్ గౌడ్ ల ద్వారా ఆశ్రయించి, 2 కోట్ల రూపాయల పరిహారం కోరారు. మధ్యవర్తిత్వం మరియు పరిష్కారం కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సౌజన్యంతో చేపట్టిన చర్చలు, సమన్వయ కృషి ఫలితంగా, రెండు పక్షాలు ఒక సామరస్యపూరిత ఒప్పందానికి వచ్చాయి. ఇందులో ప్రతివాదులు 1.40 కోట్ల రూపాయలను పరిహారంగా చెల్లించేందుకు అంగీకరించడంతో, ఈ కేసు జాతీయ లోక్ అదాలత్ ద్వారా విజయవంతంగా పరిష్కరించబడింది. మాన్యతలు మరియు అభినందనలు ఈ విజయవంతమైన పరిష్కారంలో భాగంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఈ కేసులో పాత్ర వహించిన న్యాయవాదులను, సహకరించిన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు. ఫలితం మరియు ప్రభావం ఈ పరిష్కారం ద్వారా బాధిత కుటుంబానికి సకాలంలో న్యాయం లభించడమే కాక, ప్రజలకు సత్వర, సరళమైన న్యాయనివారణ అందించడంలో లోక్ అదాలత్ వ్యవస్థ ఎంత ప్రభావవంతంగా ఉందో స్పష్టమైంది. కావున కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రజలందరినీ తమ వివాదాలను జాతీయ లోక్ అదాలత్ వేదికగా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ సుమలత, జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి దీక్ష, జిల్లా అడిషనల్ సూపెరింటెండ్ అఫ్ పోలీస్ నర్సింహా రెడ్డి, బార్ ప్రెసిడెంట్ నంద రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజా గోపాల్ గౌడ్, ఏపిపి దామోదర్ రెడ్డి, సూర్య ప్రకాష్, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, సంపత్, న్యాయవాదులు శంకర్ రెడ్డి, దేవరాజ్ గౌడ్, శ్రీధర్, శ్యామ్ గోపాల్ రావు, న్యాయ శాఖా సిబ్బంది భుజంగ్ రావు, శ్రీధర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా “తల్లికి వందనం” పథకం అమలు

‘తల్లికి వందనం” పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఈ పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు/ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు

‘తల్లికి వందనం” కింద ఈనెల 20వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదుల స్వీకరణ

సచివాలయాల్లో 1 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు ఫిర్యాదులను అందజేయవచ్చు

అన్ని ఫిర్యాదులను పారదర్శకంగా మరియు సమయానుకూలంగా పరిష్కరించేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా “తల్లికి వందనం” పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు.ప్రతి తల్లి/సంరక్షకునికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలు 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు వారి విద్యాభ్యాసాన్ని నిరాటంకంగా కొనసాగించేందుకు ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ నేపథ్యంలో “తల్లికి వందనం” పథకం అమలుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇందుకు అనుసంధానంగా, (గ్రామ/వార్డు సచివాలయాల శాఖ) ఒక పటిష్టమైన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను డాష్‌బోర్డ్‌లతో సహా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆన్లైన్ సేవల ద్వారా ఏవైనా అందిన అభ్యంతరాలను పారదర్శకంగా మరియు నిర్దేశిత సమయ పరిమితుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తింపచేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు అర్హులుగా నిర్ధారింపబడిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే తల్లులు/విద్యార్థులు ఖాతాలకు నిర్దేశిత మొత్తం జమ అవుతున్నవన్నారు. 1వ తరగతిలో చేరినటువంటి వారు మరియు గత సంవత్సరం 10వ తరగతి చదివిన వారికి వచ్చే వారంలో అర్హులుగా గుర్తింపబడినటువంటి వారికి ఇంకనూ లబ్ధి మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.”తల్లికి వందనం” పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు/ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అర్హత కలిగి ఉండి కూడా ఏవైనా కారణముల చేత అనర్హులుగా ప్రకటింపబడినచో తగిన ఆధారాలతో సంబంధిత సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్/వాడు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ సెక్రటరీని సంప్రదించి అభ్యర్థనను ఈనెల 20.6.2025 లోపు అందించాలన్నారు. అందినటువంటి ఫిర్యాదులను లేదా అభ్యర్థనలను సంబంధిత సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ చేసి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈనెల 21వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఫిర్యాదుల ధృవీకరణ మరియు అనుబంధ అర్హత జాబితా తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులుగా నిర్ధారింపబడినటువంటి 1వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల వివరాలను సంబంధిత సచివాలయంలో 30.6.2025న లబ్ధిదారులకు సమాచార నిమిత్తము సచివాలయం నోటీసు బోర్డ్ లో ఉంచుతారన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందికి, సంక్షేమము మరియు విద్యా శాఖాధి కారులకు, తెలియజేయడమేమనగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సచివాలయ సిబ్బందికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఎవరైనా ఈ పథకం కింద లబ్ధి మంజూరు విషయమై అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే అవసరమయ్యే ధృవీకరణ పత్రములను వివరములతో నమోదు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను మరియు అనుసరించవలసిన నిర్దేశిత ప్రామాణిక పద్ధతులను సక్రమముగా అనుసరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జూలై 5వ తేదీన అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థులు ఈనెల 20వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదులను అందజేయాలని సూచించారు.విద్యార్థుల అభ్యంతరాలు/ ఫిర్యాదులను పరిశీలించి అర్హత కలిగిన విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద లబ్ధి చేకూర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు

## న్యాచురల్ బ్రహ్మాస్త్రం.. చిన్న ముక్క తిన్నా చాలు.. చింతలేకుంగా జీవించొచ్చట..

అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. ఇంకా అల్లం నీటిని త్రాగడం లేదా హెర్బల్ టీ, మామూలు టీతో రెగ్యులర్ గా తీసుకోవచ్చు.. వాస్తవానికి మసాలా దినుసు అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన భాగం.. అల్లం సహాయంతో అనేక రకాల వంటకాల రుచిని పెంచవచ్చు.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.. శరీరాన్ని రిపేర్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు వివరిస్తున్నారు. అల్లం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి..? ఆయర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ కథనంలో తెలుసుకోండి..



### అల్లంలో ఎన్నో పోషకాలు..

అల్లంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాల మంది.. దీంతోపాటు విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉన్నాయి..

### అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..

1. అల్లంలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.. దీని కారణంగా జీర్ణక్రియ ప్రక్రియ సజావుగా సాగడంతోపాటు.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది.

2. అల్లం విటమిన్ సి కి మంచి మూలం.. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.

3. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.

4. అల్లం క్రమంగా తినడం వల్ల.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.

5. అల్లం వేడిని ఉత్పత్తి చేసి.. జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది.

6. అల్లం రెగ్యులర్ గా తీసుకోవడం మంచిది.. ఇది మధుమేహ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.

7. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

8. అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వంటి మానసిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

9. ఉదయాన్నే అల్లం లేదా అల్లం నీటిని తీసుకోవడం చాలా మంచిది

10. అయితే.. అల్లం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే.. అల్లం తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!





ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చుట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చుట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చుట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన



మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చుట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి



పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

## కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!


గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూఎ×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.



### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే, మీరు కాఫీ తాగటం ఇలా అలవాటు చేసుకోండి..



కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### బరువు తగ్గండి..

మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

### యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి..

యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి.

### మూడ్ మెరుగుదల

రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కాఫీని మితంగా తాగితేనే మంచిది. అతిగా తాగటం వల్ల కూడా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ కాఫీలు తాగటం వల్ల ఆకలి మందగించేలా చేస్తుంది. నిద్ర లేమి సమస్యలను కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు కనిపిస్తాయి. ఒత్తిడి పెరుగుతుంది. ఎసిడిటీ సమస్యలు వేధిస్తుంది.

## ఓర్నాయనో.. బ్రెడ్ తినే అలవాటుందా..?



## అయితే, ఆ సమస్య రావడం పక్కా అంట..

ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. మీరు క్రమం తప్పకుండా బ్రెడ్ తీసుకుంటుంటే జాగ్రత్తగా ఉండాలని.. వైట్ బ్రెడ్ చాలా సమస్యలను కలిగిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు బ్రెడ్ అనేక రకాలుగా లభిస్తుంది. సాధారణంగా, బ్రెడ్‌లో శుద్ధి చేసిన పిండిని కలుపుతారు. వైట్ బ్రెడ్‌లో ఫైబర్ కంటెంట్ అస్సలు ఉండదు. ఇది కాకుండా, బ్రెడ్ పాతబడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఎక్స్‌పైరి డేట్ అయిపోయిన వాటిని తినడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.. అయితే.. బ్రెడ్ తినడం వల్ల మలబద్ధకం వస్తుందా? అది ఆరోగ్యానికి ఎంత మంచిది..? ప్రమాదకరం? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. బ్రెడ్ తినడం సాధారణంగా సురక్షితమని భావిస్తారు. బ్రెడ్ సులభంగా జీర్ణమవుతుందని, ఇది కడుపు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతారు. తరచుగా ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు, వారు రోటీకి బదులుగా బ్రెడ్ తినడం ప్రారంభిస్తారు. కానీ వైద్య శాస్త్రం ఈ విషయాలను సరైనవిగా పరిగణించదని నిపుణులు చెబుతున్నారు.

### బ్రెడ్ మలబద్ధకానికి కారణమవుతుంది..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ, బ్రెడ్‌లో దాదాపు ఫైబర్ ఉండదు. దీని కారణంగా జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది మలవిసర్జనను సులభతరం చేస్తుంది. ఫైబర్ లేకపోవడం వల్ల మలవిసర్జనలో ఇబ్బంది ఏర్పడుతుంది. మీరు బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తింటే, శరీరానికి తగినంత ఫైబర్ అందదు.. దీని కారణంగా ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.. మలబద్ధకం సంభవించవచ్చు. బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలహీనపడుతుంది. దీనితో పాటు, బ్రెడ్ కారణంగా అపానవాయువు, గ్యాస్, ఆమ్లత్వం సమస్య కూడా వస్తుంది.

### బ్రెడ్.. క్యాన్సర్‌కు కారణమవుతుందా?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. బ్రెడ్ వినియోగం %-% క్యాన్సర్ పై అనేక అధ్యయనాలు జరిగాయి.. కానీ బ్రెడ్ కడుపు లేదా మరే ఇతర క్యాన్సర్ మధ్య ప్రత్యక్ష సంబంధం కనుగొనబడలేదు. బ్రెడ్ తినే వ్యక్తులు ఏదైనా ప్రత్యేకమైన క్యాన్సర్‌ను అభివృద్ధి చేయలేదు కానీ.. బ్రెడ్ ఖచ్చితంగా మలబద్ధకానికి కారణమవుతుంది.

### బ్రౌన్ బ్రెడ్ తినవచ్చా లేదా?

అల్పాహారంగా బ్రెడ్ తినే అలవాటు ఉంటే, బ్రెడ్ ఎంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ మాన్సి అంటున్నారు. వైట్ బ్రెడ్ కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ తినవచ్చు. బ్రౌన్ బ్రెడ్ పిండితో తయారు చేయబడింది.. ఇది తగినంత ఫైబర్ కలిగి ఉంటుంది. బ్రౌన్ బ్రెడ్ తినడం ద్వారా, శరీరానికి తగినంత

## చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు









వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.


వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.

ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.


అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.

## ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?








ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు




నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా

## స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!



నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హెూటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

### చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com